Press Note.

Date 25.5.2021.

కోవిడ్ కష్టకాలంలో గ్రామాలలో ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్ ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.వెంకట మాధవ రావు, జిల్లా పంచాయతీ అధికారి సాయన్న, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏపీడి , ఎపిఓలతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా ఉపాధి హామీ పనులను, కూలీల శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సంక్షోభంలో గ్రామాలలో ప్రతి ఒక్కరి ఆర్థిక వెసులుబాటుకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, గుర్తించిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు. జుక్కల్, లింగంపేట , గాంధారి, నిజాంసాగర్, మాచారెడ్డి మండలాలలో కూలీల శాతం తక్కువగా నమోదయిందని, కూలీల శాతం పెరిగేలా అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పని చేయాలని ఆదేశించారు. గ్రామాలలో శ్రమశక్తి సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పనుల గురించి అవగాహన కల్పించాలని, గుర్తించిన పనులను వెంటనే ప్రారంభించాలని, సోమవారం లోగా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్ని మండలాల ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు.

DPRO. KMR.